# భవిత

**డా॥ ఈడుపుగంటి పద్మజారాణి**
ఎమ్మెస్సీ (మాథ్స్), ఎం.బిఇడి, ఎం.ఏ (తెలుగు), ఎం.ఏ (సంస్కృతం) ఎం.ఏ (ఆస్ట్రాలజీ - గోల్డ్‌మెడలిస్ట్), పీ.జీ. డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ వాస్తు, ఎం.సి.వై.టి (యోగా), పీ.జీ. డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, బీ.ఎల్.
జ్యోతిష్య వాస్తు పండితురాలు
శివం రోడ్, హైదరాబాద్. ఫోన్- 8143383814
www.padmajaastro.com



**నా పుట్టిన తేది: 24-12-1983 ఉదయం 9-05 పుట్టాను. నిలకడ లేని ఉద్యోగం, ఎప్పుడూ అస్థిర అను భావన, ఉద్యోగ, వివాహ విషయమై నాకు తగిన సలహాలు వివరంగా తెలియజేయండి?**

**- పుట్టా మదన్ గోపాల్, విజయవాడ**

మీది ముఖ నక్షత్రం, సింహారాశి మకరలగ్నం ఏలినాటి శని ప్రభావం వలన 2011 నవంబర్ నుండి సుమారు 2012 మే వరకు ఇప్పటి పరిస్థితి కొనసాగుతుంది. మానసిక అశాంతి అస్థిరత తగ్గటానికి చక్కని పరిహారా లున్నాయి.

**పరిహారాలు:**

1. దక్షిణం ఏ ఇబ్బందులు లేకుండా చూడాలి
2. డైమండ్, పచ్చ రెండూ ధరించాలి
3. తెలివితేటలు అతిగా ఉపయోగించవద్దు
4. ప్రతి మంగళవారం (సుబ్రహ్మణ్యస్వామి దేవాలయం) సందర్శన
5. 2012 దాటాక నిలకడ ఉద్యోగ సూచన
6. 2014-2015 మధ్య గృహ యోగం
7. చేతికి పగడం వున్న, దక్షిణ గుమ్మంలో వున్న ఇబ్బందులు అధికం
8. జాయింట్ పనులు కలిసిరావు
9. వ్యక్తిగత జాతక పరిశీలన అవసరం

★★★

**మేడమ్! నా పుట్టిన తేది 12-6-1972 ఉదయం 7.30 ని॥లకు. జీవితంలో స్థిరత్వం లేదు. స్థిరమైన ఉద్యోగంలో ఉంటానా లేదా. ఒకవేళ వ్యాపారం చేస్తే ఏ విధమైనా వ్యాపారం చేయవచ్చు తెలుపగలరు. అలాగే లక్కీ స్టోన్ తెలియజేయండి.**

**- జె.బి.మోహన్, కడప**

మీకు 2011నవంబర్ దాకా నడిచేది అర్థాష్టమ శని. అందువలన అన్నిరకాల ఆటం కాలు 2007 దాకా దాదాపు ఏలనాటి శని ప్రభావం వలన జీవితంలో స్థిరత్వం లేదు. మీకు వస్త్ర సంబంధమైన వ్యాపారం లేదా పాలు, పెరుగు, బియ్యం బాగానే వుంటాయి. మీకు సరిపడు రత్నం 'డైమండ్'.

**పాటించాల్సిన పరిహారాలు:**

1. ప్రతి గురువారం దేవాలయ సందర్శన (సాయిబాబా) నవగ్రహాలు
2. అతి మొహమాటం తగ్గించుకోవాలి, మీ పనులు మీద ధ్యాస వుంచాలి. అనవసర మధ్యవర్తిత్వం, అతి మంచితనం చాలా ప్రమాదం
3. డైమండ్-11 సెంట్స్ ఎడమచేతి మధ్యవ్రేలికి శుక్రవారం ఉదయం 6-7 గం॥ మధ్య ధరించాలి.
4. 'ఈశాన్యం'లో ఇబ్బంది లేని ఇల్లు మంచిదే
5. మీరున్న ఇంటికి ఈశాన్యదోషం (ఇంటిగుమ్మం) వుంది. జాగ్రత్త అవసరం

★★★

**మేడమ్! నేను 26-04-1965, సోమవారం ఉదయం 5-10ని॥లకు పుట్టాను. ఇప్పటి వరకూ నేను అద్దె ఇళ్ళల్లో అనేక బాధలు పడుతున్నాను. నాకు సొంత ఇల్లు కట్టుకునే అదృష్టం ఉందా లేదా? స్థలం కొనుక్కుని ఇల్లు కట్టుకుంటానా? లేక ఇల్లు కొనుక్కుంటానా? వివరించ ప్రార్థన.**

**- కాట్రగడ్డ వెంకట్రావు, సామర్లు**

కొన్ని కొన్ని జాతకాల్లో కొన్ని ఇబ్బందులుంటాయి కొందరికి వృత్తిలో ఆనందం కరువు అవుతుంది కొందరికి సంతానంలో ఆటంకాలు, కొందరికి వివాహం బాధలు అలాగే మీ జీవితంలో గృహనికి సంబంధించి బాధలు కోకొల్లలున్నాయి. మీ జాతకానికి గృహ స్థానాధిపతి బుధుడు. అది ఆశాజనకంగా లేదు. 2016 దాటాక ఇంక చిరాకులు తప్పవు. అందుకే మీరు త్వరపడి పరిహారాలు పాటించుట శ్రేయస్కరం 2009 నుంచి 2011 నవంబర్ దాకా ( 2 సం॥ బట్టి విఫల ప్రయత్నాలు అయినాయి మీకు) బాగోలేదు.

**పరిహారాలు:**

1. ముత్యం + పుష్యరాగం కలిపి కుడిచేతి చూపుడు వ్రేలికి ధరించాలి. (వెండితో)
2. బుధవారం సత్యనారాయణ స్వామి/రామాలయం సందర్శన 16 వారాలు.
3. బుధ జపం చేయించాలి

పైవి పాటించి 2012-2013 మధ్య ప్రయత్నిస్తే కట్టిన ఇల్లు కొనే అవకాశం ఉంది.

4. 'ఉత్తర ద్వారం' మంచిదికాదు

★★★

**నా వయసు 36 సం॥లు ఇంతకాలం గవర్నమెంటు జాబ్ (గ్రూప్-2, గ్రూప్-4) వంటి వాటి మీద దృష్టి పెట్టడం వల్ల ఏ వ్యాపారం సరిగా చేయలేకపోయాను. ఇంకా పెళ్ళి కాలేదు. పెళ్ళి చేసుకునేయోచన కూడా లేదు. అయితే ఆధ్యాత్మికత వైపు మరలాలనే ఆలోచన ఉన్నా విషయవాంఛలను జయించలేకపోతున్నాను. రిషి ప్రభాకర్ సంస్థ వారి సిద్ధ సమాధి యోగలో చేరినాను. వారి ఆదర్శ సమాజంలోకి నన్ను ఆహ్వానిస్తున్నారు. వారు స్థాపించే స్కూల్స్, పరిశ్రమలలో నేను భాగస్వామి కావడం. అయితే విషయవాంఛలను జయించలేని నేను అందులో ఇమడగలనా? లేదంటే నేనే సొంతగా జిరాక్స్ షాపు వంటిది పెట్టుకొని జీవనం సాగించాలా నాకు ఎదుగుదలకు అవకాశం కనిపించడం లేదు? దయచేసి మార్గం చెప్పండి. ఇప్పుడు ఎదైనా పీ.జీ. చేస్తామన్నా చదివే ఓపిక లేదు.**

**- యన్. గిరి, తిరుపతి**

మీ లగ్నం, నడిచే దశలు అన్నీ ఆధ్యాత్మికతను సూచిస్తున్నాయి. గడిచిన సమయం అంతగా ఆశాజనకంగా లేదు. రెండు పడవల పైన కాళ్ళు అన్న ధోరణి వుంది. అదే ఇప్పుడు కూడా అనిపిస్తున్నది. ముందుగా మీకు మానసిక స్థిరత్వం కావాలి.

**పరిహారాలు:** ఎమరాల్డ్, మయూర నీలం కలిపి దాదాపు 2 క్యారెట్స్ పైన కుడిచేతి మధ్యవ్రేలికి ధరించటం

2. శని, గురు జపం, శాంతి, హోమం
3. డైమండ్ తీసెయ్యండి
4. ఆగ్నేయ దోషం ఉన్న ఇంటిలో వద్దు
5. మీరు పైవి పాటించి స్వంతంగా 2011 నవంబర్ దాటాక మీరు అనుకునే వ్యాపారం పెట్టుకోవడం చాలా ఉత్తమం.

---

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ............................ పుట్టిన తేదీ : ............................

పుట్టిన సమయం : ...................... పుట్టిన వూరు (మండలం) : .............

ప్రశ్న : ............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'భవిత' 'సూర్య' ఆదివారం సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33, ఫ్యాక్స్: 040 2360 0024. sunday@suryaa.com